# బహుమానం

పర్వతారోహణ ద్వారా తన జీవితాశయాన్ని నెరవేర్చుకున్న మూడు పాయల వాలుజడ ఏ పర్వతంమీద తన కాలుమోపాలో తేల్చుకోలేక అటూ, ఇటూ చేస్తున్న నృత్యానికి అడుగున వున్నా, అడుగడుగునా ఆనందమే అని కాలి గజ్జెలు పంతు పాడుతుండగా హంసలా, కలహంసలా నడిచే భావన అంటే నాకు ఎంతో ఇష్టం.

ఉదయాన్నుంచి ఆ గజ్జెల చప్పుడు కొరకు వేచి వున్న నాకు "అమ్మాయ్ పైకి పోయి బట్టలు తీసుకునిరా" అన్న మా ఇంటి ఓనరు అయిన బామ్మ మాటలతో నాకు ప్రాణం లేచివచ్చినట్లయింది.

నేను బ్యాంక్‌లోఉద్యోగంచేసుకుంటూ ఈ మిద్దె మీదున్న గదిలో అద్దెకుంటున్న పరాన్నజీవిని.

భావన ఈ ఇంటి ఓనరు బామ్మగారి ఏకైక మనుమరాలు. డిగ్రీ చదువుతోంది. తల్లిదండ్రులు లేక బామ్మ పెంపకంలో పెరిగిన ఓ బుద్ధిజీవి. ఇక బామ్మ విషయానికొస్తే డెబ్బైఏళ్ళు పైబడినా ఇంకా గుండ్రాయిలా తిరిగే బామ్మను చూస్తే నాతోపాటు మా వీధిలోవారికికూడా కొంచెం ఆశ్చర్యం.

అసలు నాకు బామ్మను చూస్తే ఏదో జంకుతో కూడిన భయం. లేటుగా వస్తే ఆమె చూసేచూపులు సూటిగా దూసుకుపోతాయి.

అప్పుడప్పుడూ భావనను వెదికే చూపులు బామ్మ చూపులతో కలవలేక కలవరపడిపోయేవి.

'ఏం బాబూ ఏమన్నాపోయాయా వెదుకుతున్నట్లున్నావ్' అనే బామ్మమాటలతో నాకు చప్పున నీరసం వచ్చేది. ఈ బామ్మను దాటి భావనతో ఎలా మాట్లాడాలో తెలియక చచ్చేవాణ్ని.

ఈరోజు ఎలాగైనా మాట్లాడాలి అనుకుంటూ అద్దం ముందు నిలబడి గడ్డం పరికించాను.

క్షమదానం కొరకుఎదురుచూస్తున్న కంకరరోడ్డు గుర్తుకొచ్చింది.. షేవింగ్ సెట్ తీసుకొని బాల్కనీలో చాపపరచి కూర్చొని బ్రష్‌చేసుకోసాగాను. భావనతో ఎలా మాట్లాడాలో అని ఆలోచిస్తూ.

అలా ఆలోచిస్తూనే ఎదురుగాఆరేసివున్న భావన బట్టలమీదకు మళ్ళాయి నాచూపులు. అలా గాలికి ఎగురుతున్న తెల్లటి పైటను చూస్తూంటే గజ్జెలతో నడిచే భావననే చూస్తున్నట్లుంది. అలా చూస్తున్న నా దృష్టి ఓ దగ్గర ఆగిపోయింది. మనసులోని ఆనందం పెదాల మధ్య చిరునవ్వుగా మారింది.

రెండు చీరల మధ్య గాలికి ఎగురుతున్న సైజు సుమారు ముప్పైరెండు వుండొచ్చు. రెండురోజులుగా ఊర్లో లేనని అజాగ్రత్తగా ఆరవేసినట్లుంది.దాన్నే చూస్తూ బ్రష్ చేసుకోసాగాను.

వచ్చిన అవకాశాన్ని వాయుదేవుడు ఏ మాత్రం చేజార్చుకోదలుచుకోనట్లుంది. నిశ్శబ్దంగా ఉపయోగించుకుంటున్నాడు. మాటిమాటికి పైకి ఎగరకొడుతూ ఆనందాన్ని అనుభవిస్తున్నాడు.

తన బరువూ ఏం తక్కువ కాదన్నట్లు ఎగిరినట్లే ఎగిరి యథాస్థితికి చేరుకుంటోంది ఆ తెల్లటి బ్రా. వీరి జగడంతో తనకు సంబంధంలేదని స్థిరంగా పట్టుకొని చిద్విలాసంగా ఊగుతోంది ఆ చిన్నతీగ.

ఊహాలోకాల్లో విహరిస్తున్న నేను గజ్జెల చప్పుడుతో ఒక్కసారిగా ఈ లోకంలోకి వచ్చాను. భావన పైకి వస్తున్నట్లుంది. క్రమంగా గజ్జెల చప్పుడు పెద్దదవుతూ వుంది నా గుండె చప్పుడులాగే.

మెల్లెక్కి పైకి వచ్చిన భావన ఊహించనిదేదో జరిగినట్లు నన్ను చూసి ఒక్కసారి ఆగి నెమ్మదిగా కదిలింది. అద్దంలో నుంచి ఓరకంట గమనిస్తున్న నేను వెంటనే బుద్ధిగా షేవ్ చేసుకోసాగాను.

మెత్తటి అడుగులతో గజ్జెల చప్పుడుతో నెమ్మదిగా నన్ను దాటిన భావన తీగలాగా వణుకుతున్న చేతులతో తీగమీద ఆరేసిన బట్టలను గుంపుగా లాగి చేతిమీద వేసుకొని వెనక్కి తిరిగింది.

ఏమన్నా మాట్లాడదామని నోటిదాకా వచ్చిన మాటలు, నోటికి ఉప్పగా తగిలిన రక్తంతో తడిచి

నూవుశెట్టి కృష్ణకిషోర్



ఆగిపోయాయి. గాటు పెట్టిన బ్లేడ్‌సెట్‌ను పక్కన పెట్టి వెళ్తున్న భావనను ఈసారి నేరుగా చూడసాగాను. తడబడుతూ పోతున్న భావన తన చేతుల మీదనుంచి జారిపోతున్న తన ముప్పైరెండుని గమనించక నేను గమనించటంలో నా తప్పేమీ లేదు.

జంట బరువులు మోసే తన ఒంటరి బరువును మోయలేని భావనమీద అలిగి జాలిగాజారుతూ మెట్ల దగ్గర పడిపోయిన 'బ్రా' యుద్ధక్షేత్రంలో సైనికుడు వదిలేసిన రక్షణకవచంలా ఒంటరిగా వుండిపోయింది. దాన్నిచూస్తూనే నాకో చిన్న చిలిపి ఆలోచన. అలా అని నాకేమీ జబ్బేమీ లేదండోయ్.

నెమ్మదిగా సమీపించి వణుకుతున్న చేతులతో పైకి తీసి అటూఇటూ చూశాను. ఎవరన్నా గమనిస్తే వున్న పరువులు పోతాయని. ఎవరూలేరు. ధైర్యం చేసి దాచేశాను పరువు క్రింద. మళ్ళీ వచ్చి బుద్ధిగా షేవ్‌చేసుకోసాగాను అదురుతున్న గుండెతో.

పది నిమిషాల తర్వాత వచ్చింది బామ్మ పైకి. నా గుండె ఒక్కసారి ఆగి కొట్టుకోసాగింది.

వస్తూనే అడిగింది "బాబూ ఇక్కడేమన్నా మా భావన బట్టలు మర్చిపోయిందా" అని.

జంకకుండా చెప్పాను. ఏమో బామ్మా! నేనేమీ గమనించలేదేనని. నేను చేసిన పని కాస్తా తెలిస్తే ఇంకేమీ లేదు. నా సామానులు వీధిలో వుంటాయి. అందుకే అబద్ధం చెప్పాను.

అయినా విషయం బామ్మదాకా పోతుందని అనుకోలేదు. నమ్మినట్లే కన్పించింది. కాని నాకు నమ్మకం కలగలేదు. ఒక విధమైన జంకు కల్గింది.

నాకు నేను ధైర్యం చెప్పుకున్నాను. ఎందుకంటే నేను తీసేటప్పుడు ఎవరూ చూడలేదు.

షేవింగ్ ముగించి బకెట్ తీసుకొని క్రింద వున్న బావి దగ్గరకు పోయాను. బావిలో బకెట్ వేసినా కళ్లు మాత్రం బావి మీద లేవు. అంతలోనే విన్పించింది బామ్మగొంతు బావి దగ్గర ఎవరే అని.

భావన చెప్పిన సమాధానం విన్పించలేదు. తర్వాత విన్పించింది నా చెవుల్లో సీసము పోసినట్లుగా "అబ్బాయ్" అన్న బామ్మ గొంతు.

ఆ పిలుపు వినగానే ఒక్కసారి నా గుండె నే తోడుతున్న బకెట్‌లో పడినట్లనిపించింది.

ఇదేంటి ఎప్పుడూ లేంది ఈరోజు బామ్మ కొత్తగా 'అబ్బాయ్' అని పిలుస్తోంది.

ఆలోచించసాగాను. నా వణుకు నాకుతప్ప ఇంకెవరికీ కన్పించనీయదలచుకోలేదు.

అంతలోనే బయటకు వచ్చింది బామ్మ. "ఏంటి బామ్మా" అన్నాను వీలయినంత గంభీరంగా.

"చూడబ్బాయ్ మాకా మగదిక్కులేదు. ఈ రోజు బజారుదాకా పోయి కొంచెం సహాయం చేసి పెట్టు నాయనా" అంది బామ్మ మామూలుగా.

అమ్మయ్య! ఇందాకా నా చెవులు పొరబడ్డాయని గట్టిగా మనసుకి నచ్చచెప్పుకొని-

"అలాగే బామ్మగారూ ఏంటి విషయం" అన్నాను ఉషారుగా బకెట్‌లో నీరుపోస్తూ.



## కానుక-కలయికలు

**మా**ధురీదీక్షిత్‌కు లేటు వయసు వీరాభిమాని. వృద్ధచిత్రకారుడు ఎమ్.ఎఫ్. హుసేన్ ఈమధ్య ఒక వినాయకుడ్ని బహూకరించాడు.

**కొ**న్నాళ్ళుగా మమతాకులకర్ణి ఇంటికి తరచూ జాకీష్రాఫ్ వస్తున్నాడట. ఏంపనో?

**క**రిష్మాకపూర్ ఆమధ్య సల్మాన్‌ఖాన్ తమ్ముడు తీసిన సినిమాలో నటించడానికి నిర్మొహమాటంగా డబ్బు సంగతి తేల్చమని అడిగినప్పట్నుంచి వాళ్లిద్దరికీ మాటల్లేవు. కానీ ఇటీవల ఒక విదేశీ స్టేజ్ షోకు వెళ్ళొస్తూ మళ్ళీ కలిసిపోయారు.

"మరేం లేదు నాయనా. ఈరోజు మా భావనకు పెళ్ళిచూపులు. అందుకని బజారుదాకా పోయి వాళ్లకి కావలసిన ఫలహారాలు కొంచెం తెచ్చిపెట్టు ఏమీ అనుకోకుండా" అని అంది.

అప్పటికే నా పని అయిపోయింది. భావనకు పెళ్ళిచూపులు అనగానే బక్కెట్లో నుంచి నా గుండె సరాసరి బావిలో పడ్డట్లయిపోయింది.

రాని చిరునవ్వుతో "అలాగే బామ్మా పది నిమిషాల్లో వస్తాను" అంటూ బకెట్‌తో మెట్లెక్కసాగాను పెళ్ళి చూపుల గురించి ఆలోచిస్తూ.

ఇక రెండే రెండు మెట్లు దూరం నా గదికి. అవి దాటేసివుంటే నా పరిస్థితి ఎలా వుండేదో కాని వెనుక నుంచి "చూడు 'అబ్బాయ్' కాస్త తొందరగా రా నాయనా ఆలస్యం చేసేవు"

-అన్న బామ్మ గొంతు విని ముందుకు తూలి పడబోయి నిలదొక్కుకున్నాను.

అమ్మ బామ్మా, ఇందాక నా చెవులు పనిచేయలేదనుకున్నాను. కాని ఇప్పుడు తెలిసింది ఈ ముసలి బుర్ర బాగా పనిచేస్తుందని. రా ఎంత దాకా వస్తావో చూద్దాం అనుకొని పదినిమిషాల్లో స్నానం ముగించి కిందకు వచ్చాను. అప్పటికే ఎదురుచూస్తున్న బామ్మ చేతిలో ఓ బుట్టా, ఓ చీటీపెట్టి "త్వరగా రా నాయనా ఆలస్యం చేసేవు" అంది.

'అలాగే బామ్మా!' అని నోటిదాకా వచ్చిన మాట కిటికీలోనుంచి చూస్తున్న భావనను చూసి ఆగిపోయింది. అప్పటిదాకా కిటికీ దగ్గర నిలబడి చూస్తున్న భావన నేను గమనించగానే పక్కకు వెళ్లింది.

నిరాశగా బయలుదేరాను. బయలుదేరే సమయానికి గుర్తుకొచ్చింది. ఈరోజు ఆదివారం. ఊరునుంచి అమ్మానాన్నలు వస్తున్నారని. ఏం చెయ్యాలో అర్థం కాలేదు. ఒక్క నిమిషం ఆలోచించి బామ్మ చేతిలో తాళం పెట్టాను. విషయం చెప్పి, అమ్మావాళ్ళు వస్తే తాళంఇవ్వమని చెప్పాను. త్వరగా స్కూటరు బయటకు తీసి బజారుకి బయలుదేరాను.

మధ్యమధ్యలో పెళ్ళికొడుకుని తిట్టుకుంటూ ఓ అరగంట తర్వాత అన్ని సామానులతో ఇంటికి చేరాను. అప్పటికే కంగారుగా వాకిట్లోనే ఎదురు చూస్తున్న బామ్మ నా చేతిలో తాళంచెవి పెట్టి "మీ వాళ్ళు ఎవరూ రాలేదు బాబూ. చాకలి మాత్రం వచ్చి బట్టలు తీసుకొని పోయాడు" అంటూ నా చేతిలో వున్న సంచి, డబ్బులు తీసుకుంది.

ఒక్కసారి నా గుండె ఝల్లుమంది. గబగబా పైకి పోయి వెదికాను. ఎక్కడా కన్పించలేదు నేను దాచిన బ్రా. తల పట్టుకొని కూర్చున్నాను ఒక్క చిన్న తప్పుకు ఇన్ని తిప్పలా అని.

ఇప్పుడు అది చాకలి దగ్గర వుందో లేక బామ్మ కొట్టేసిందో అర్థంకాని అయోమయ పరిస్థితి. అన్నీ ఒక్కసారిగా చుట్టుముట్టినట్లయింది.

వచ్చే పెళ్లికొడుక్కి భావన నచ్చితే ఇంకేమీ అడ్డుండదు. సలక్షణంగా పెళ్లిజరుగుతుంది.

హాయిగా వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకుంటారు. తను మాత్రం పెళ్లిలో భోజనాలు వడ్డిస్తూ, మధ్యమధ్యలో బామ్మ చేత ఇది చెయ్ 'అబ్బాయ్' ఇటురా 'అబ్బాయ్' అనిపించుకుంటూ వుండాలి.

ఛీ. ఇంతకాలం నుండి ఇక్కడ వుంటూ కూడా భావనతో ఒకటి రెండుసార్లుతప్ప మాట్లాడలేని తన చేతకానితనంతో కళ్ళతోనే మాట్లాడే భావనకు సరిగా జవాబులివ్వలేక ఈరోజు చేజేతులా భావనను దూరం చేసుకుంటున్నాడు.

పెళ్ళిచూపుల లోపల ఎలాగైనా ఓసారి భావనతో మాట్లాడి తన మనసులోని మాట చెప్పాలి అని లేని ధైర్యం తెచ్చుకుంటూ ఆలోచిస్తున్నాడు.

ఇంతలో కింద చప్పుడైంది. పెళ్ళివాళ్లు వచ్చినట్లున్నారు. ఎందుకో ఒక్కసారి పెళ్ళికొడుకుని చూద్దాం అనిపించి బయటకు వచ్చి బాల్కనీ నుంచి కిందకు చూశాను. వచ్చింది పెళ్ళివాళ్లు కాదు. మా అమ్మా నాన్న. కిందకు వెళ్ళాను. కాని కింద పరిస్థితికి నాకు ఆశ్చర్యంతో పాటు నవ్వూ వచ్చింది.

బామ్మ పెళ్ళివాళ్ళనుకొని మా వాళ్ళకు స్వాగతం పలుకుతోంది. బామ్మా వీళ్ళు పెళ్ళివాళ్ళుకాదు. మా అమ్మానాన్న అంటూ విడమరచి చెప్పబోయాను. బామ్మ సీరియస్‌గా చూసింది.

అమ్మ చిన్నగా నవ్వింది.

"పోవయ్యా పెళ్ళికొడుకా పోయి బట్టలు మార్చుకొని త్వరగా రా" అంటూ బామ్మ పకపకా నవ్వింది. నాకంతా అర్థంకాని పరిస్థితి.

ఎవరు బామ్మా, ఎవరు పెళ్ళికొడుకో అర్థంకావటం లేదు. ఎదురుగా కిటికీలోనుంచి నవ్వుతున్న భావన. అలా నవ్వుతున్న భావన చేసినసైగతో అర్థం అయింది నేనే ఆ పెళ్ళి కొడుకునని.

# బాలీవుడ్ తారల వివరణలు



## కరిష్మాకపూర్

**రాజాహిందుస్థానీ (తెలుగులో 'ప్రేమబంధం') తరువాత క్వాలిటీ చిత్రాలలోనే నటిస్తానని ప్రకటించారే...అంటే ఇక మసాలా సినిమాలు చెయ్యరా?**

నన్నుఆ పాత్రంచేసుకోకండి. ఇన్నాళ్ళు నాకు నచ్చినా నచ్చకపోయినా, వచ్చిన అవకాశాలను వచ్చినట్టు ఒప్పుకునే దాన్ని. కానీ ఈమధ్య జీత్, రాజా హిందూస్థానీ, కూలీ నంబర్ వన్‌లాంటి వరస హిట్‌లు రావటంతో వచ్చిన పాత్రలలో నటనను ప్రదర్శించే అవకాశం వున్న వాటిని ఎంచుకునే ఛాన్సు దొరికింది. అంతే. బొనుకనీ 'రాజా హిందూస్థానీ' తెలుగులో (ప్రేమబంధం) బాగా ఆడలేదట, ఎందుకని? అందరూ ముందే హిందీ చూసేశారా?

## గోవిందా

**ఈమధ్య కరిష్మాకపూర్, మీరూ ఎడ మొహం పెడమొహంగా వుంటున్నారట ఎందుకని?**

అదేంలేదే! మా ఇద్దరిదీ హిట్‌జంట. మా కాంబినేషన్‌లో అన్నీ సక్సెస్‌లే. అందువలనేకాదు, నిజ జీవితంలోకూడా మేము మంచి స్నేహితులం. మా ఇద్దరికి తగువులు పెట్టాలని చాలామంది ప్రయత్నించారుకానీ, ఎవరివలనా కాలేదు... బబితఅంటే(కరిష్మాతల్లి)కికూడానేనంటే చాలా అభిమానం. తెలుసా!

## అక్షయ్‌కుమార్

**పొరావరణం చూస్తే తమరు రవీనా టాండన్‌కు చెయ్యివ్వబోతున్న ట్టుందే? ఈమధ్య పూజా బాత్రాతో తిరుగుతున్నారట?**

నేను పూజాతో తిరగటం మీరు చూశారా? లేదు కదా! అదేమరి. ఎవరో చెప్పే పుకార్లను నమ్మకండి. అయినా నేను ఏ అమ్మాయితో తిరుగుతున్నానో తెలుసుకుందామనే గొడవతప్ప మీకూ, మీతో చెప్పిన వాళ్ళకీ వేరే పనిలేదా?

## సన్నీడియోల్

**మీకు జాతీయ స్థాయిలో అవార్డు తెచ్చిన 'ఘాయల్' వంటి చిత్రాన్ని, ఆ తరువాత కూడా 'దామిని' చిత్రంలో గొప్పపేరు తెచ్చే పాత్రనూ ఇచ్చిన దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషితో మీకు గొడవలేంటి?**

గొడవలున్నమాట నిజం. కానీ వివరాలు చెప్పటం, ఆ సంగతులు చర్చించటం నాకు ఇష్టంలేదు. అతనీమధ్య ఒకసారి నన్ను కలిశాడు... అపార్థాలన్నిటినీ మరిచిపోదాం అన్నాడు.

నేను విని ఊరుకున్నాను. షేక్‌హాండిచ్చి పంపేశాను.

## టాబూ

**ఇంత బతుకూ బతికి చివరకు మరొకరికి (రంభకు) డబ్బింగ్ చెప్పుకునే ఖర్మ పట్టిందా టాబూకు...అని జనం నవ్వుకుంటున్నారు తెలుసా?**

'జుద్వా' సినిమాలో రంభకు నేను గాత్రదానం చేసినమాట నిజమే.

హీరో హీరోయిన్‌లుగా వున్న వాళ్ళు మరొకరికి డబ్బింగ్ చెప్పటమంటే సినిమా రంగంలో అదేదో నేరంఅన్నట్టు ముద్ర పడిపోయింది!

నేను డబ్బింగ్ చెప్పింది రంభకోసం కాదు– నా ప్రియమైన సాజిద్ కోసం. ఆయనే ఆ సినిమా నిర్మాత. తనకోసం ఏమైనా చేస్తాను. ఆలా చెయ్యలేకపోతే మా ప్రేమకు అర్థంలేదు.

---

ఒక్కసారి పెద్దగా అరిచి ఎగరాలనిపించింది. కాని పక్కన వున్న మా నాన్నను చూసి పైకి పరిగెత్తాను. ఆ తర్వాత అమ్మ చెప్పింది.

తనెప్పుడో ఇంట్లోచెప్పిన విషయం. నాన్న నేను లేనప్పుడు వచ్చి అమ్మాయిని చూడటం, బామ్మతో మాట్లాడటం, బామ్మ ఆనందంగా ఒప్పుకొని కావాలని ఈ విషయం దాచిందని.

ఈ విషయం విన్న తర్వాత ఇన్ని నమ్మలేని విషయాలు థ్రిల్ అనిపించినా నే కోరుకున్న భావన మరి నా దరికి చేరుతున్నందుకు మాత్రం చాలా సంతోషం కల్గించింది.

మల్లెల మంచంమీద కూర్చున్న నాకు ఇదంతా కలగా వుంది. పెద్దవాళ్ళు రావటం, పదిరోజుల్లో ముహూర్తాలు కుదరటం, పెళ్ళి అవటం చకచకా జరిగిపోయాయి. వెనక్కి తిరిగి చూసుకుంటే చాలా ఆశ్చర్యంగా వుంది. అసలు భావనతో ఎన్ని మాట్లాడాలని అనుకున్నాను. పెళ్ళికి ముందు వీలు కలుగలేదు. మరిఇప్పుడో అనుకునేంతలో కిర్రుమని తలుపు చప్పుడు అయింది. ఎదురుగా భావన.

వెనుకనే తలుపులు మూసుకున్నాయి.

అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి మూడడుగులు వేసి నిలిచిపోయిన భావన చేతిలో గ్లాసు నెమ్మదిగా వణుకుతోంది. లేచి అదురుతున్న గుండెలతో భావనను సమీపించి చేయి అందుకోబోతున్న నా చేయి టక్‌టక్ మన్న తలుపు చప్పుడుకి చప్పున వెనక్కి వచ్చేసింది.

వేగంగా పోయి మంచంమీద కూర్చున్నాను.

భావనకూడా కంగారుగా వెనక్కి చూసి నెమ్మదిగా తలుపు తీసింది. ఎదురుగా బామ్మ.

వచ్చాంరా బాబూ అనేకునేంతలో నేరుగా లోపలికి వచ్చి భావన చేతిలో ఏదో ప్యాకెట్ పెట్టి చెవిలో ఏదో చెప్పి పోతూపోతూ నావంక గుర్రుగా చూస్తూ తలుపు వేసుకొనిపోయింది. కొంపతీసి ఫ్యామిలీ ప్లానింగ్ ఐటమ్స్ కాదు కదా అని అనుమానం వచ్చినా భావన చెబుతుందికదా అని మౌనం వహించాను.

నా ఉత్సాహం గమనించి భావన "మరే బామ్మ మీకు ఇది ఆమె బహుమానంగా ఇవ్వమంది" అంది.

నాకా బహుమానమా ఏదీ చూడనీ అంటూ తీసుకోబోయాను. బామ్మ ముందు దీన్ని విప్పి చూడమంది. తర్వాతా అన్నాను. కళ్ళు టపటపా కొడుతూ తల వాల్చింది.

ప్యాకెట్ తీసుకొని ఓపెన్ చేయబోయాను. "అబ్బే" అంది కంగారుగా.

"దాన్ని మీరు కళ్ళకు గంతలు కట్టుకొని తీసి అది ఏమిటో చెప్పాలని బామ్మ షరతు, నాది కూడా" అంది కొనమెరుపుగా.

సరే మొదటి కోరిక ఎందుకు కాదనాలి అని ఉత్సాహంగా కళ్ళకి గంతలు కట్టుకొని ఓపెన్ చేసి నెమ్మదిగా చేతితో తడమసాగాను. అది ఏదో చెప్పగెలవాలని. అలా తడుముతూ ఎత్తులూ, పల్లాలు దాటుతూ పోతుంటే ఎక్కడో అపశ్రుతి. నా చేతికి అన్నీ తెలుస్తూనే వున్నాయి.

అది అదే అని అర్థంఅయ్యే లోపల చేతికి తగిలిన హుక్ అది అదే అని నిర్ధారించింది.

అంటే ఒక్కసారి వెన్ను జలదరించింది. వెంటనే కళ్ళకు గంతలు లాగేశాను.

చేతిలో పాములా ముప్పై రెండు. తల పట్టుకొని దొరికిపోయిన దొంగలా నీళ్ళు నమలసాగాను.

"ఇది...ఇది మీ దగ్గరకు ఎలా వచ్చింది" అని అడిగాను బింకంకొద్దీ.

అప్పుడు చెప్పింది భావన. ఇది ఆరోజు నేను దాచి పెట్టివుంటానని బామ్మకు అనుమానం రావటం, 'అబ్రాయ్' అని కంగారు పెట్టి ఏడిపించడం, తాళం ఇచ్చిపోయినప్పుడు చాకలిద్వారా వెదికి తీసి దాచి పెట్టడం, ఈరోజు దాన్నే బామ్మ బహుమతిగా ఇవ్వటం– అన్నీ చెప్పి నవ్వసాగింది భావన.

నాకు తల తిరిగిపోయింది. అమ్మో దెబ్బతిన్నాను బామ్మా నీ దగ్గర అన్నాను పెద్దగా–

"ఏమైనా మా బామ్మ మంచిది" అంది భావన.

బామ్మకాదు 'బ్రామ్మ' సరిదిద్దాయి నా పెదవులు భావన పెదవులను.

ఇంతకీ నా పేరు చెప్పలేదు కదండీ 'సుబ్రావ్' అండీ అదేనండి సుబ్బారావు.